క్లుప్తంగా

లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీవో


పి.ధర్మవరం సమీపంలో నష్టం వివరాలు తెలుసుకుంటున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్

ఎస్.రాయవరం: మండలంలో తుపానుకు దెబ్బతిన్న పొలాలు, లోతట్టు ప్రాంతాలను నర్సీపట్నం ఆర్డీవో జయరాం సందర్శించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. మండల ప్రత్యేకాధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మహేష్ వరద బాధిత గ్రామాలను సందర్శించారు. వెంకటాపురం గ్రామంలో నీటమునిగిన కాలనీ పరిశీలించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కాలనీ వాసులకు సూచించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న వరాహనది గండిని పూడ్చాలని సర్పంచ్ సత్యం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను కోరారు. రేవుపోలవరం గ్రామంలో ఇళ్లను ఈవోపీఆర్డీ పరిశీలించారు.

హరిపాలెం కుళ్లి కాలువ గేట్ల ఎత్తివేత

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం కుళ్లి కాలువ గేట్లను బుధవారం ఎత్తించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆవ పరిసరాల్లో నీటి మట్టం పెరుగుతున్నందున జలవనరుల శాఖ ఏఈ డీ.లోకేష్, నీటి సంఘం అధ్యక్షుడు పెంటకోట వెంకట అప్పారావు సమక్షంలో గేట్లను ఎత్తారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి


మునగపాకలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బొడ్డేడ ప్రసాద్

మునగపాక/పాయకరావుపేట: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక దళితవాడ, సంతబయలులో అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు. అంబేడ్కరిజమ్ పునాది అసోసియేషన్ కన్వీనర్ రాజాన బుజ్జి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కోనపల్లి రామ్మోహనరావు, మార్కెట్‌కమిటీ మాజీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, ఎంపీటీసీ బోడకర్తి గణేష్, పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు. పాయకరావుపేట పట్టణంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ఒంపోలులో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు

మునగపాక/అచ్యుతాపురం(అనకాపల్లి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మునగపాక, అచ్యుతా పురం మండాలల్లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. మునగపాక మండలంలోని ఒంపోలులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి బొద్దపు శ్రీరామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ద్వారం జానకీరామ్, పార్టీ నేతలు ద్వారం రామునాయుడు, వెంకట్, వెంకటప్పారావు, ఈవోఆర్డీ పి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఉప్పవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ లాలం రాంబాబు,కో-ఆప్షన్ జడ్పీటీసీ నర్మాల కుమార్,వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమ రాజు వాసు,మాజీ సర్పంచ్ చిన్ని శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు,కోన లచ్చన్నాయుడు పాల్గొన్నారు.


ఉప్పవరంలో పార్టీ జెండా ఆవిష్కరణ


నీటమునిగిన నక్కపల్లి వీవర్స్‌కాలనీ


వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు


నక్కపల్లి వీవర్స్‌కాలనీ వద్ద సహాయక కార్యక్రమాలు చేపడుతున్న కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ,తహసీల్దార్ అంబేడ్కర్, వైస్‌ఎంపీపీ నానాజీలు



రమణయ్యపేట వద్ద రోడ్డుకు పడిన గండి

జలమయం


పెనుగొల్లు గ్రామంలో కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

- సహాయక చర్యలు చేపట్టిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- ఇళ్లలో వరదనీటిలో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు

మిచాంగ్ తపాను కారణంగా కురిసిన వర్షాలకు భారీగా నీరు చేరడంతో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. నీట మునిగిన పొలాలను వ్యవసాయాధికారులు సందర్శించి, తగు సూచనలు చేస్తున్నారు.


వగ్గంలోకి చేరిన వరదనీరు


హరిపాలెం పరిధిలో వరి పనలను సరిచేస్తున్న అన్నదాతలు


చినగుమ్ములూరులో ముంపుప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ అప్పన్న తదితరులు


కందిపూడిలో దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న డీటీ నూకరాజు


వీవర్స్ కాలనీలోని ఓ వీధిలో వరదనీరు

నక్కపల్లి: జాతీయరహదారిని ఆనుకుని ఉన్న నక్కపల్లి జలదిగ్బంధంలో చిక్కుకుంది. వీవర్స్‌కాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీలు నీటమునిగాయి. ఈ రెండు కాలనీలకు ఎగువన ఉన్న రావుల చెరువులోకి భారీ గా వర్షంనీరు చేరడంతో తెల్లవారుజామున గండిపడింది. వీవర్స్‌కాలనీలోని ఇళ్లల్లోకి నీరుచేరడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. మగ్గాలు, చీర తయారీ కోసం సిద్ధం చేసిన ముడిసరుకు నీట మునగడంతో తీవ్రంగా నష్టం వాటిల్లిందని నేతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెటిరోకంపెనీకి వెళ్లే రోడ్డులో ఉపమాక గ్రామస్తుల కోసం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో పెద్ద ఎత్తున వరదనీరు చేరింది. ఉద్దండపురంలో పలు ఇళ్లు నీటమునిగాయి. బకెట్లలో నీటిని బయటకు తోడి, సామగ్రిని కాపాడే ప్రయత్నాలు చేశారు. మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో పలు తాటాకు ఇళ్లు, పూరిగుడెసెలు నీటమునిగాయి. జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సూరిబాబు తదితరులు గ్రామంలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. ముకుందరాజుపేట గ్రామంలో పలు పెంకిటిళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.నక్కపల్లి మండలంలో 500 ఎకరాల్లో వరిపంట నీటమునిగిందని మండల వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన నీటమునిగిన వరిపంటను అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సిహెచ్‌రామలక్ష్మి,ఆర్‌బీకే సిబ్బందితోకలిసి రమణయ్యపేట,గొడిచర్ల,ముకుందరాజుపేట,వేంపాడు,కాగిత,దోసలపాడు, గుల్లిపాడు గ్రామాల్లో పరిశీలించారు.

రోడ్డుకు గండి

మండలంలో రమణయ్యపేట రోడ్డుకు గండిపడింది. వర్షపునీరు భారీగా రావడంతో గుల్లిపాడునుంచి రమణయ్యపేట వెళ్లే తారు రోడ్డు సగం వరకు గండిపడింది. దీంతో పలు గ్రామాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గండిపడిన రమణయ్యపేట రోడ్డును ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పరిశీలించారు. తక్షణమే గండిపూడ్చి రాకపోకలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. జాతీయరహదారిపై చినదొడ్డిగల్లు జంక్షన్ వద్ద కూడా భారీగా వరదనీరు చేరింది. సీఐ అప్పన్న, ఎస్‌ఐ విభీషణ్‌రావులు జేసీబీల సాయంతో డివైడర్లు, సైడుకాలువలకు రంధ్రాలు ఏర్పాటు చేసి వరదనీటిని బయటకుపంపించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. పెదబోదిగల్లం నుంచి పెట్టుగోళ్లపల్లి, నర్సీపట్నం రోడ్డుకు వెళ్లే రైల్వే అండర్‌పాస్‌లోకూడా భారీగా వరదనీరు చేరింది.

అచ్యుతాపురం(అనకాపల్లి): తుపాను కారణంగా మండలంలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పొలాలతో పాటు, కోత దశకు వచ్చిన వరి పైరు మునిగింది. హరిపాలెం, జగ్గన్నపేట, కొండకర్ల, తిమ్మరాజుపేట, ఎర్రవరం, ఉప్పవరం, మల్లవరం, జగన్నాథపురం పరిసర ప్రాంతాల్లో పంటలకు నష్టాన్ని కలిగించింది. పూడిమడక పరిధిలోని కొండపాలెంలో గనగళ్ల యర్రయ్య, నూకమ్మలు నివాసముంటున్న గది కూలిపోయింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

మునగపాక: భారీ వర్షాలకు వరిపంట మునిగింది. మునగపాకలో నేలకొరిగిన వరిపైరును వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. బాధిత రైతులకు న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడతానన్నారు. మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి తిమ్మరాజుపేటలో పరిశీలించి ముంపునకు గురైన వరిపైరును పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. పూడిమడక రోడ్డు కిందగా వెళుతున్న తాగునీటి పైప్‌లైన్ దెబ్బతినడంతో వైఎస్సార్‌సీపీ మండల అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వడంతో ప్రమాదం జరగకుండా తగు చర్యలు చేపట్టారు. మునగపాకలో పలు చోట్ల వర్షపునీరు నిలిచిపోవడంతో తొలగించేందుకు సర్పంచ్ దిమ్మల అప్పారావు తగు చర్యలు తీసుకున్నారు.

రాంబిల్లి: మండలంలో 1,331 ఎకరాల్లో వరిపంట నేలకొరిగిందని, మరో 842 ఎకరాల్లో వరిపంట నీట మునిగిందని ఏవో సి.సుమంత తెలిపారు. దిమిలి, కట్టుబోలు, మర్రిపాలెం, రజాల, కుమ్మరాపల్లి, రాజుకోడూరు, పంచదార్ల, మామిడివాడ తదితర గ్రామాల్లో వరిపంట నీటమునిగింది. మామిడివాడ , నారాయణపురం తదితర గ్రామాల్లో ఏవో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. పలు గ్రామాల్లో ఆయా ఆర్‌బీకేల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సూచనలు చేశారు.

ఉధృతంగా శారదా నది

ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుండటంతో నారాయణపురం వద్ద యలమంచిలి- గాజువాక బైపాస్ రోడ్డును తాకుతూ మైనర్ శారద నది ప్రవహిస్తోంది.మేజర్ శారద నదిలోనూ ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తోంది. గండ్లు పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పలు సాగునీటి కాలువల్లోకి నీరు రాకుండా రైతులు చర్యలు చేపట్టారు.

ఎస్.రాయవరం: మండలంలో 1500 హెక్టార్లలో వరి పంట నీట మునిగినట్టు వ్యవసాయాధికారి సౌజన్య తెలిపారు. దార్లపూడి, చినగుమ్ములూరు, పి.ధర్మవరం ,తిమ్మాపురం, పెదగుమ్ములూరు, పెట్టుగోళ్లపల్లి, గెడ్డపాలెం, సర్వసిద్ధి, వాకపాడు, ఉప్పరాపల్లి, పెద ఉప్పలం, గుర్రాజుపేట తదితర గ్రామాల్లో నష్టం తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. ఎస్.రాయవరం, లింగరాజుపాలెం గ్రామాలకు వెళ్లే వంతెన పైనుంచి నీరు పొంగి పొర్లడంతో లింగరాజుపాలెం, కర్రివానిపాలెం, వెంకటాపురం,బసవపాడు, ఎస్.రాయవరం శివారు అగ్రహారానికి రాకపోకలు బంద్ అయ్యాయి. సాయంత్రానికి నది ఉధృతి మరింత పెరిగింది. లోతట్టు ప్రాంతాలైన పెనుగొల్లు పీహెచ్‌సీ కాలనీ, ఎస్.రాయవరం రెల్లివీధి, కొరుప్రోలు న్యూ ఎస్సీకాలనీ, పి.ధర్మవరం వివేకానందకాలనీ, వెంకటాపురం ఎస్సీ కాలనీ,లింగరాజుపాలెం ఎస్సీ కాలనీ నీట మునిగాయి. పెనుగొల్లు ఎస్సీ కాలనీ వాసులను సమీప పాఠశాల భవనం లోనికి తరలించినట్టు తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. ఎస్.రాయవరం శివారు అగ్రహారం వద్ద వరాహనది నీరు గట్టు పైనుంచి పొంగి పొర్లుతోంది. నీరు ఎక్కువ అయితే గండిపడే ప్రమాదం ఉందని సమీప గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే

నీట మునిగి పలుగ్రామాలను బుధవారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు సందర్శించా రు. నీటి ఉధృతి తగ్గేవరకు పెనుగొల్లు కాలనీ వాసులను పునరావాస కేంద్రాల్లో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. వెంకటాపురంలో నీరుపారుతున్న రోడ్డుపై కాలినడకన వెళ్లి కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు. అంతకు ముందు కొరుప్రోలులో పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.చినగుమ్ములూరు,చెల్లాపురం, గోకులపాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు,మైలారు శ్రీనివాసరావు,వెంకటాపురం సర్పంచ్ కొప్పిశెట్టి సత్యం ఉన్నారు.

పాయకరావుపేట: నీట మునిగిన వరి పొలాలను వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు పరిశీలించారు. మండలంలోని నామవరం, గుంటపల్లి గ్రామాల్లో వరి పంటను ఆర్ఏఆర్ఎస్‌వ్యవసాయ శాస్త్రవేత్తలు సీహెచ్.రామకృష్ణ, వి.చంద్రశేఖర్ పరిశీలించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు ఏవో పి.ఆదినారాయణ, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు. మండలంలోని మాసాహేబుపేటలో 10 ఇళ్లు, కందిపూడిలో రెండు, రాజవరంలో రెండు, పీఎల్‌పురంలో రెండు ఇళ్లు దెబ్బతిన్నాయి. వీటిని డీటీ కె.నూకరాజు పరిశీలించారు. కొన్ని ఇళ్లు పూర్తిగాను, మరికొన్ని పాక్షికంగాను దెబ్బతినడంతో నష్టంఅంచనా చేస్తున్నట్లు చెప్పారు.

యలమంచిలి(అనకాపల్లి రూరల్): యలమంచిలి పట్టణం జలమయమైంది.ఈ ఏడాదిలో అత్యధికంగా 24 గంటల్లో సుమారుగా 25.68 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. పట్టణానికి సమీపంలో ఉన్న ప్రధానమైన శేషుగెడ్డ, మాలగెడ్డ,దొంగగెడ్డ సహా పంటకాలువలు,కొండగెడ్డలు,వాగులు ఉప్పొంగి ప్రవహించాయి.శేషుగెడ్డ ఉగ్రరూపం దాల్చడంతో బుధవారం ప్రధానరహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొక్కిరాపల్లి రైల్వే గేటు వద్ద కూడా దొంగగెడ్డ ఉప్పొంగి ప్రవహించడంతో అక్కడ కూడా రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. మాలగెడ్డలో నీరు ఉధృతంగా ప్రవహించడంతో పంటపొలాలన్నీ ముంపునకు గురయ్యాయి.మాలగెడ్డ,శేషుగెడ్డల వద్ద రహదారులపైకి ప్రవహించిన నీటి ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ కొండలరావు పర్యవేక్షణలో సిబ్బంది జేసీబీతో తొలగించేచర్యలు చేపట్టారు. నీట మునిగిన వరి పొలాలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. తహసీల్దారు రాణీ అమ్మాజీ, వీఆర్వోలు,పట్టణం,మండలంలోని గ్రామాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు ఆయా ప్రాంతాల్లో సహాయక,పునరావాస చర్యల్లో పాల్గొన్నారు.


బయ్యవరం వద్ద మునిగిన వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


శేషుగెడ్డవద్ద వర్షపునీటిని తొలగింపును పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ కొండలరావు


మునగపాకలో నష్టాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్


తిమ్మరాజుపేటలో తడిసిన వరిని పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి జ్యోత్స్నకుమారి


పూడిమడకలో నేలకూలిన గది


మర్రిపాలెంలో నీటమునిగిన వరిపంటను పరిశీలిస్తున్న అధికారి రామారావు


నారాయణపురంలో సూచనలిస్తున్న ఏవో సుమంత


నారాయణపురం వద్ద యలమంచిలి-గాజువాక రోడ్డును తాకుతూ ప్రవహిస్తున్న శారదా నది


బసవపాడు వద్ద వరాహనదిగట్టుపై వేసిన ఇసుక బస్తాలు

ముమ్మరంగా సహాయక చర్యలు


వీవర్స్ కాలనీలో వృద్ధుడిని సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న స్థానికులు


బాధితులకు భోజనం సమకూర్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు


శేషు గెడ్డ వద్ద సహాయక చర్యల్లో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద్


తుపాను బాధితులకు పాలు,గుడ్లు అందజేస్తున్న సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు

నక్కపల్లి: కాలనీలు నీటమునిగిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిశీలకుడు వీసం రామకృష్ణ , వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఉపసర్పంచ్ వీసం రాజు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వలంటీర్లు, హుటాహుటిన వీవర్స్‌కాలనీ, రాజీవ్‌నగర్‌కాలనీలకు చేరుకున్నారు. జేసీబీలు, పంచాయతీ పారిశుధ్యకార్మికుల సాయంతో చెరువుకు గండ్లుకొట్టించి కాలనీవీధుల్లో నిలిచిన నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేశారు. కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు. ఇళ్లల్లో సామగ్రిని, వరదనీటిలో చిక్కుకున్న వృద్ధులను స్థానికుల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సాయంత్రం వరకు అక్కడే ఉండి సహాయక చర్య లు చేపట్టారు. రాజీవ్‌నగర్‌కాలనీలో కూడా ఇదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా ఇదే తరహా సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. తహసీల్దార్ అంబేడ్కర్, ఎంపీడీవో శ్రీనివాస రావు, డీఎల్‌పీవోలో మూర్తి ముంపునకు గురైన కాలనీలను సందర్శించి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వరదబాధితులకు భోజన సదుపాయం

నక్కపల్లిలో నీట మునిగిన చేనేత కాలనీలో బాధితులకు వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు బుధవారం భోజన సదుపాయం కల్పించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్‌ఎంపీపీ వీసం నానాజీ అధికారులతో కలసి అంగన్‌వాడీ కేంద్రం వద్ద సుమారు 300 మందికి భోజన ఏర్పాట్లు చేశారు. కాలనీ నీట మునగడంతో బాధితుల సామగ్రి తడిసి ముద్దయింది. కట్టుబట్టలతో వీరంతా సురక్షిత ప్రాంతాలకు తరలివచ్చారు. దీంతో వీసం కుటుంబం చొరవతీసుకుని అధికారులతో సంప్రదించి స్థానిక అంగన్‌వాడీ కేంద్రం వద్ద భోజన సదుపాయం కల్పించారు. ఉదయం అల్పాహారం కూడా అందించారు. రాత్రికి బాధితులందరికీ నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సంఘం ప్రతినిధి శ్రీపాద ప్రణవ్‌రామ్ భోజన సదుపాయం కల్పించారు. సహాయక కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు బంగారాజు, అల్లాడకొండ, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పలు రాజకీయపార్టీల నాయకులు వీవర్స్‌కాలనీని సందర్శించి, బాధితులను ఓదార్చారు.

యలమంచిలి: మిచాంగ్ తుపాను బాధితుల కోసం అధికారులు, నాయకులు ముమ్మరంగా సహాయక చర్యలు నిర్వహిస్తున్నారు. యలమంచిలి అగ్నిమాపక కేంద్రం, రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న శేషు గెడ్డ ఉధృతంగా ప్రవాహించడంతో అనకాపల్లి, యలమంచిలి మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణ ఎస్‌ఐ పాపినాయుడు సంఘటన స్థలానికి చేరుకుని అధికారులతో కలసి సహాయక చర్యలు చేపట్టారు. తహసీల్దారు, రాణీ అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ సచివాలయ సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యంటించి సహాయక చర్యలు చేపట్టారు. వర్షాలకు యర్రవరం యానాద్రి కాలువ ఉధృతంగా ప్రవాహించడం వల్ల పట్టణంలో మిలట్రీ కాలనీ,ఎఎస్ఆర్ కాలనీలు ముంపునకు గురయ్యాయి. కొత్తపేటలో ఒక ఇంటి గోడ కూలి, వృద్ధుడు గాయపడ్డాడు. మండలంలో అన్ని గ్రామాల్లో వాగులు, గెడ్డలు, మైనర్ శారదా నది ఉధృతంగా ప్రవాహించడం వల్ల పంట పొలాల్లోకి నీరు చేరింది. ఏటికొప్పాక, పీఎస్‌ఆర్ పేట, బయ్యవరం, పులపర్తి, జంపపాలెం, తురంగలపాలెం తదితర గ్రామాల్లో వరి పంట నీటి మునిగింది.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు.బుధవారం యలమంచిలి మండలంలో ఏటికొప్పాక గ్రామంలో పంట పొలాలను అధికారులతో కలసి పరిశీలించారు. మండలంలో వరి పంటకు ఎంతమేర నష్టం జరిగిందో తహసీల్దారు రాణీ అమ్మాజీ ఎంపీడీవో అప్పలనాయుడు, వ్యవసాయాధికారి మోహనరావుతో కలసి తెలుసుకున్నారు.

బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

ఎమ్మెల్యే బాబూరావు


వీవర్స్‌కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి: తుపాను కారణంగా నియోజకవర్గంలోజరిగిన నష్టాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తానని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. నీట మునిగిన నక్కపల్లి వీవర్స్ కాలనీ, ముకుందరాజుపేట, ఉద్దండపురం తదితర తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని పంట నష్టాన్ని గుర్తించాలని అధికారుల ను ఆదేశించినట్టు చెప్పారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వానికి తెలియజేస్తామన్నా రు. ముకుందరాజుపేటలో నీట మునిగిన లోతట్టు ప్రాంతాలను, వరిపైరును ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శీరంనర్సింహమూర్తి తదితరులు ఉన్నారు. నర్సీపట్నం ఆర్డీవో జయరాం కూడా నక్కపల్లి మండలంలో వరద ప్రాంతాలను సందర్శించారు. లోతట్టుప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.